

మనం
మెదక్ సంగారెడ్డి సిద్దిపేట
శనివారం | 7 | అక్టోబర్ | 2023 | పేజీలు : 8

# 18 గంటలు మీ సేవలోనే

### ఎక్కడున్నా సిద్దిపేట మీదే ధ్యాస
### నాటి గోడమీది హామీలు నిజమయ్యాయి
### ఆశీర్వదిస్తే మరింత శ్రమిస్తా
### రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు



సిద్దిపేట, అక్టోబర్ 06, మనం న్యూస్ ప్రతినిధిః దేవుడిచ్చిన శక్తితో శక్తివంచన లేకుండా 18 గంటలు ప్రజలకు సేవ చేసేందుకే ప్రయత్నిస్తున్నానని రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు అన్నారు. మీరు ఓట్లేసి ఆశీర్వదించడం తోనే నేనిక్కడున్నా. ఏది ఏమైనా, ఎవ్వరేమన్నా సిద్దిపేటే ముమ్మాటికీ తన కుటుంబమని అన్నారు. శుక్రవారం ప్రైవేటు ఫంక్షన్ హాల్‌లో జరిగిన కార్యక్రమాల్లో వెనుకబడిన తరగతుల వారికి రూ. 1 లక్ష గ్రాంటు, గృహలక్ష్మి లబ్ధిదారులకు ప్రొసీడింగ్‌లు, చిన్నకోడూరు మండల జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల పట్టాల పంపిణీ కార్యక్రమంలో మంత్రి హరీష్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీష్‌రావు మాట్లాడుతూ నాడు సిద్దిపేట ఎలా ఉండే నేడు ఎలా ఉంది. మీరే స్వయంగా చూస్తున్నారు. ఎన్నికలప్పుడు వచ్చే వారి మాయమాటలు నమ్మొద్దు. నేనేంటో మీకు తెలుసు.... ఎక్కడున్నా ధ్యాసంతా మీపైనే అన్నారు. ఎక్కడ చూసినా పచ్చదనం, విశాలమైన రోడ్లు, విద్య, వైద్యంలో ముందంజ, ఆహ్లాదకరమైన వాతావరణం, కాలంతో సంబంధం లేకుండా రెండు పంటలకు గోదావరి జలాలు సాధించుకున్నాం. ఫలితంగా సిద్దిపేట అభివృద్ధిలో దూసుకుపోతుందన్నారు. దేశానికి తెలంగాణ రోల్ మోడల్ అయితే, తెలంగాణ రాష్ట్రానికి నేడు సిద్దిపేట దిక్సూచిగా మారిందన్నారు. ఏ పని చేసినా మీ గౌరవం పెంచేదిగానే పని చేశా... నాటి గోడమీది రాతలు నేడు నిజమయ్యాయి. సిద్దిపేట జిల్లా సాధించుకున్నాం... గోదావరి జలాలు తెచ్చుకున్నాం... సుదీర్ఘ రైల్వే లైన్ కల సాకరమైంది. స్థానికంగానే ఐటి కంపెనీని నెలకొల్పి ఉద్యోగాలు కల్పిస్తున్నామన్నారు. ప్రతిక్షణం మీ ఆనందాన్నే కోరుకుంటా...తానెక్కడికెళ్లినా, ఏది కొత్తగా కనిపించినా ఇది మా సిద్దిపేటలో ఎందుకు ఉండొద్దు ...? అని భావిస్తుంటా. సిద్దిపేటే నా కుటుంబం. ఎక్కడున్నా మీ మీదే నా ధ్యాస అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, మాజీ ఎమ్మెల్సీ ఫారూఖ్ హుస్సేన్, సుడా ఛైర్మన్ మారెడ్డి రవిందర్‌రెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ మంజుల రాజనర్సు జంగిటి కనకరాజు, నియోజకవర్గ పరిధిలోని ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వరం
# ‘అల్పాహారం’

### ప్రారంభించిన ఎమ్మెల్యే సతీశ్
### పొద్దుగాల విద్యార్థుల పస్తులకు చెల్లు
### రూ.2.48 కోట్లతో పలు పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు

6 లో



# గులాబీ గూటికి కంఠారెడ్డి

### కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కేటీఆర్
### కీలక పాత్ర పోషించిన సునీతారెడ్డి
### కాంగ్రెస్ మాటిచ్చి మోసం చేసింది: కంఠారెడ్డి తిరుపతిరెడ్డి

మెదక్/పాపన్నపేట, అక్టోబర్ 06, మనం న్యూస్ః మెదక్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కంఠారెడ్డి తిరుపతిరెడ్డి అనుకున్నట్టుగానే బిఆర్ఎస్ పార్టీలో చేరారు. శుక్రవారం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ సమక్షంలో ఆయన తోపాటు అతని అనుచరులు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. గులాబీ కండువా కప్పి మంత్రి కేటీఆర్ వారిని పార్టీలోకి ఆహ్వానించారు. తిరుపతిరెడ్డి బిఆర్ఎస్ పార్టీలో చేరడంలో మహిళా కమీషన్ ఛైర్‌పర్సన్ సింగిరెడ్డి కీలక పాత్ర పోషించారు. బిఆర్ఎస్ పార్టీలో చేరిన సందర్భంగా కంఠారెడ్డి తిరుపతిరెడ్డి మాట్లాడుతూ గత పదేళ్లుగా కాంగ్రెస్ పార్టీని మెదక్ జిల్లాలో బలోపేతం చేసేందుకు శాయశక్తులా కృషి చేశానని, కానీ టికెట్ ఇస్తామని చెప్పి పార్టీ మోసం చేసిందన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజలతో మమేకమైన నాయకులను కాకుండా డబ్బు సంచులతో వచ్చిన పారాషూట్ లీడర్లకు మాత్రమే టికెట్లు అమ్ముకుంటుందన్నారు. అందుకే ప్రజా సంక్షేమం కోసం పాటుపడుతున్న సీఎం కేసీఆర్ నాయకత్వంలో పని చేసేందుకు బిఆర్ఎస్‌లో చేరామన్నారు. మెదక్ జిల్లాలోని అన్ని మండలాల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు



బిఆర్ఎస్‌లో చేరుతున్నారని, మెదక్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపిస్తామన్నారు. అనంతరం బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కేటీఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్‌లోకి తన క్యాడర్‌తో పాటు వస్తున్న తిరుపతిరెడ్డికి హృదయపూర్వక స్వాగతం పలికారు. పార్టీ కోసం కష్టపడిన తిరుపతిరెడ్డి లాంటి నాయకులను కాంగ్రెస్ బలవంతంగా బయటకు పంపిందన్నారు. కానీ బిఆర్ఎస్ బలోపేతం చేసేందుకు ముందుకు వచ్చి పార్టీలో చేరడం

మిగతా 2లో..



## శారీరక ధృఢత్వానికి క్రీడలు అత్యవసరం

### ఆటవస్తువులను పంపిణీ చేసిన మున్సిపల్ ఛైర్‌పర్సన్ మంజుల రాజనర్సు



సిద్దిపేట రూరల్, అక్టోబర్ 06, మనం న్యూస్: విద్యార్థులకు తరగతి గదులలో విద్యతోపాటు శారీరక ధృఢత్వానికి ఆటలు ముఖ్యమని మున్సిపల్ ఛైర్మన్ మంజుల రాజనర్సు అన్నారు. క్రీడా ప్రాంగణాలు కలిగి ఉన్న ప్రభుత్వ పాఠశాలలకు ఆటవస్తువులను పంపిణీ చేసే కార్యక్రమంలో భాగంగా మున్సిపల్ కార్యాలయంలో కమీషనర్ సంపత్‌కుమార్‌తో కలిసి పట్టణంలోని 21 ప్రభుత్వ పాఠశాలలకు క్రీడా కిట్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత క్రీడలకు పెద్దపీట వేయడం జరిగిందన్నారు. గ్రామీణ ప్రాంతంలోని విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో ప్రతిభను కనబరుస్తున్నారన్నారు. మంత్రి హరీష్‌రావు చొరవతో ప్రభుత్వ పాఠశాలలు పటిష్టమయ్యాయని, విద్యార్థులకు నాణ్యమైన చదువు, భోజనంతోపాటు ఆటల సౌకర్యం కూడా కలిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ రాజనర్సు, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## గులాబీ గూటికి కంఠారెడ్డి

మొదటి పేజీ తరువాయి..

స్వాగతించదగిన విషయమన్నారు. తిరుపతిరెడ్డితోపాటు పార్టీలో చేరిన ప్రతి ఒక్కరిని పార్టీ కాపాడుకుంటుందని, వారికి సముచిత గౌరవాన్ని కల్పిస్తామని మంత్రి కేటీఆర్ అన్నారు. తిరుపతిరెడ్డికి కార్పొరేషన్ ఛైర్మన్ పదవి లేదా ప్రస్తుత హోదాకు తగ్గ పదవి ఇవ్వనున్నారని తెలిసింది. కాగా అంతకుముందు తిరుపతిరెడ్డి హరీష్‌రావు, పద్మాదేవేందర్‌రెడ్డిలతో భేటీ అయ్యారు. పార్టీలో చేరిన వారిలో చిన్నశంకరంపేట మండల అధ్యక్షులు పోతరాజు రమణ, యూత్ కాంగ్రెస్ మెదక్ జిల్లా అధ్యక్షులు మహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద వధువు వివాహానికి పలువురి చేయూత



దౌల్తాబాద్, అక్టోబర్ 06, మనం న్యూస్: నిరుపేద వధువు వివాహానికి మేము సైతం సోషల్ ఆర్గనైజేషన్ 1992-1993 రాయపోల్ పదవ తరగతి బ్యాచ్ ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేసినట్లు ఓయు జేఏసి ఛైర్మన్, ప్రజా కళాకారులు దరువు అంజన్న అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని దొమ్మాట గ్రామంలో నిరుపేద ముస్లిం వధువు వివాహానికి ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి చెందిన దూదేకుల హమీద్ కూతురు సానియా బేగం వివాహానికి తమవంతు సాయం అందించడం జరిగిందన్నారు. అదేవిధంగా ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు మహమ్మద్ సుల్తానా ఉమర్ సమాచారం మేరకు తమ వంతు సహకారం రూ. 41 వేలు అందించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఆర్ ఫౌండేషన్ అధ్యక్షురాలు, మహమ్మద్ సుల్తానా ఉమర్, ప్రధాన కార్యదర్శి పుట్ట రాజు, ఉపాధ్యక్షులు ముబాషిర్ తదితరులు పాల్గొన్నారు.

# ఐలమ్మ సేవలు చిరస్మరణీయం

### చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే రఘునందన్‌రావు

దౌల్తాబాద్, అక్టోబర్ 06, మనం న్యూస్: రజాకార్లతో పోరాడి భూమి కోసం భుక్తి కోసం ఎదురు నిలిచిన వీరవనిత చాకలి ఐలమ్మ అని, ఆమె సేవలను మర్చిపోవద్దని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. శుక్రవారం దౌల్తాబాద్ మండల పరిధిలోని ముబారస్‌పూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన చాకలి ఐలమ్మ విగ్రహాన్ని తన సొంత డబ్బులతో ఏర్పాటు చేశామన్నారు. శుక్రవారం ఆయన ముఖ్య అతిథిగా హాజరై చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెట్టి చాకిరికి వ్యతిరేకంగా,





బానిసత్వ విముక్తి కోసం పోరాడిన తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ అని ఎమ్మెల్యే కొనియాడారు. భారత ప్రధాని మోదీ మహిళలకు 33 శాతం రిజర్వేషన్‌లు అమలు చేశారని గుర్తు చేశారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుండాని మోదీ మహిళలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తున్నారన్నారు. అనంతరం గ్రామంలో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కానుగుల స్వామి, ఎంపిటిసి తిరుపతి, కోనాయిపల్లి సర్పంచ్ సురేందర్‌రెడ్డి, కుమ్మరి నర్సింలు, బీజేపీ మండల అధ్యక్షులు పోతరాజు కిషన్, కొకూరి యాదగిరి, ముత్యాల శ్రీను, బొట్కు లక్ష్మణ్, రమేష్, రజక సంఘం అధ్యక్షులు నర్సింలు, ఉపాధ్యక్షులు నాగరాజు, అశోక్, కుమార్, స్వామి, గణేష్, యాదగిరి, అజయ్, భాను, సైదయ్య, రమేష్ పాల్గొన్నారు.

## ఘనంగా వడ్డే ఓబన్న వర్ధంతి వేడుకలు

### ఓబన్న ఆశయాలు అనుసరించాలి: నీలం మధు ముదిరాజ్

పటాన్‌చెరు, అక్టోబర్ 06, మనం న్యూస్: పటాన్‌చెరు మండలం చిట్కుల్ గ్రామంలో ఎన్ఎంఆర్ యువసేన కార్యాలయంలో వడ్డే ఓబన్న వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నీలం మధు ముదిరాజ్ పూలమాల వేసి నివాళులు అర్పించారు. బిసి బిడ్డగా అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజల తరుపున ప్రజల మనిషిగా ఈ ఎన్నికల్లో మీ ముందుకు వస్తానని ఎన్ఎంఆర్ యువసేన వ్యవస్థాపక అధ్యక్షులు నీలం మధు ముదిరాజ్ తెలిపారు. నాయకునిగా కాకుండా ఓ వ్యక్తిగా ప్రజల గొంతుగా బిసి బిడ్డగా మీలో ఒకనిగా నిరంతరం మీ అభ్యున్నతికి పాటుపడుతానన్నారు. మన జనాభా శాతం ఎంత మనం ఎక్కడున్నాం అని ప్రతి ఒక్కరు ఆలోచించుకోవాలన్నారు. ముదిరాజ్ జాతిని






బిసి సంఘాలను దూరం పెట్టడం అన్యాయమన్నారు. ప్రతి పండుగకు వెళ్లి ప్రజా సమస్యలు తెలుసుకొని గ్రామాల్లో, పట్టణాల్లో తిరిగి సమస్యలు పరిష్కరిస్తానన్నారు. గత నాలుగేళ్లుగా ఎన్ఎంఆర్ యువసేన అభిమానులు, అనుచరులు, బంధువులు అన్ని వర్గాలతో కలుపుకొని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నానన్నారు. అసెంబ్లీ టికెట్ కేటాయించకపోవడంతోనే ముదిరాజ్‌లను దూరం పెడతారా అంటూ వారిలోచైతన్యం పెరిగి అందరూ ఒక్కతాటిపైకి వచ్చి పోరాడుతున్నారని తెలిపారు. బిసి సబ్బండ వర్గాల కోసం నిరంతరం పోరాడుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు వెంకటేష్, మురళి, రాజ్‌కుమార్, ఈశ్వర్, దస్తగిరి, ఎల్లప్ప, రాజు, జగదీష్ , కృష్ణ, ఎన్ఎంఆర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధి

### ప్రజలకు సంక్షేమం

### వివిధ పార్టీల నుండి చెరుకు శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్‌లో చేరిక

దౌల్తాబాద్, అక్టోబర్ 06, మనం న్యూస్: దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధి గతంలో దివంగత నేత ముత్యంరెడ్డి హయాంలోనే జరిగిందని, మరోసారి నియోజకవర్గ అభివృద్ధి సాధించి ముందుకు వెళ్లాలంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని కాంగ్రెస్ దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం రోజున మండల పరిధిలోని లింగాయపల్లి తండాలో సుమారు 50 మంది మహిళలు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు గతంలో ముత్యంరెడ్డి చేసిన అభివృద్ధి పనులకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీ పథకాలు నచ్చి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారు మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గంలో దివంగత నేత ముత్యంరెడ్డి చేసిన అభివృద్ధి తప్ప ఇంత వరకు కొత్త బిఆర్ఎస్, బీజేపీలు చేసిందేమీ లేదన్నారు. రెండున్నరేళ్లలో ఎమ్మెల్యేగా గెలిచిన వ్యక్తి ఏ ఒక్క కార్యకర్తను కూడా పట్టించుకోలేదన్నారు. ఎన్నికల ముందు లేనిపోని వాగ్దానాలు చేసి మభ్యపెట్టి ఎన్నికల్లో గెలిచిన తర్వాత ప్రజలకు చేసిందేమీ లేదన్నారు. దుబ్బాక నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలుస్తుందని ప్రజలు



అనుకుంటారని, ఇది ముమ్మాటికీ నిజమన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రజలు బిఆర్ఎస్, బీజేపీ పార్టీలకు తగిన గుణపాఠం చెప్తారన్నారు. ఎన్నికల సమయం రాగానే ఎంతో మంది వస్తుంటారు, వెళ్తుంటారు కానీ ప్రజల గుండెల్లో ఉన్న మనిషిని మాత్రం మర్చిపోవద్దని ప్రజానీకానికి ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పడాల రాములు, మాజీ అధ్యక్షులు దశరథరెడ్డి, దౌల్తాబాద్ మండల పార్టీ ఉపాధ్యక్షులు గొడుగుపల్లి స్వామి, జనరల్ సెక్రటరీ మల్లారెడ్డి, ఎస్సీ సెల్ అధ్యక్షులు బందారు లాలు, ఇందుప్రియాల్ ప్రవీణ్, సంపత్‌రెడ్డి, దొమ్మాట ఇమ్రాన్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 8న జరిగే ముదిరాజ్ ఆత్మగౌరవ సభను

# జయప్రదం చేయండి



సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 06, మనం న్యూస్ః తెలంగాణ ముదిరాజ్ సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో సికింద్రాబాద్ పరేడ్‌గ్రౌండ్‌లో ఈనెల 8న ఆదివారం జరిగే ముదిరాజ్‌ల ఆత్మ గౌరవ సభను విజయవంతం చేయాలని ముదిరాజ్ సంఘం నాయకులు కోరారు. శుక్రవారం సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో వారు ముదిరాజ్ సంఘం పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధిక సంఖ్యలో యావత్ ముదిరాజ్ సమాజం ఈ సభకు హాజరై విజయవంతం చేయాలని కోరారు. ముదిరాజ్‌ల జనాభా ప్రకారం మా హక్కులు మాకు కావాలని, రాజకీయంగా బిఆర్ఎస్ పార్టీ ఒక ఎమ్మెల్యే సీటు కూడా ఇవ్వకుండా ముదిరాజ్‌లను చిన్నచూపు చూసిందన్నారు. ఏ రాజకీయ పార్టీ అయినా ముదిరాజ్‌లకు ఎమ్మెల్యే సీట్లు కేటాయించకుండా చిన్న చూపు చూసిందన్నారు. బిసి డి నుండి బిసి ఏ లోకి మమ్మల్ని చేర్చే వరకు మా పోరాటం కొనసాగుతుందన్నారు. ఈనెల 8న పరేడ్ గ్రౌండ్‌లో జరిగే సభకు ముదిరాజ్‌బంధువులంతా హాజరై సభవను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బైరి శంకర్ ముదిరాజ్, మల్యాల బాలరాజు ముదిరాజ్, రాఘవాపూర్ నర్సింహ, మాజీ ఎంపిటిసి కనకయ్య, నర్సింలు, తాటికొండ శ్రీనివాస్, బొడ్డు సునీల్, మోతుకు శ్రీనివాస్, మండల హరికిషన్, చిప్పరి సుదర్శన్, యాదగిరి, రాజు, గట్టయ్య పాల్గొన్నారు.

## ప్రతి ఆడబిడ్డకు కానుకగా బతుకమ్మ చీర



నంగునూరు, అక్టోబర్ 06, మనం న్యూస్ః ప్రతి ఆడబిడ్డకు కానుకగా బతుకమ్మ చీరలను సీఎం కేసీఆర్ అందించడం జరుగుతుందని రైతుబంధు మండల అధ్యక్షులు బద్దిపడగ కృష్ణారెడ్డి అన్నారు. నంగునూరు మండలం అక్కెనపల్లి గ్రామంలో శుక్రవారం ప్రభుత్వం అందిస్తున్న బతుకమ్మ చీరలను గ్రామ సర్పంచ్ శ్రీమంతుల వెంకటేశంతో కలిసి మహిళలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పాలనలో మహిళలు ఆత్మగౌరవంగా జీవిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి మాజీ వైస్ ఛైర్మన్ తిప్పని నాగేందర్, నాయకులు వెంకటేష్ గౌడ్, శ్రీనివాస్, రాజు, కృష్ణ, రాజయ్య, రాజేశం, పంచాయతీ కార్యదర్శి పద్మ తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ డివిజన్ సాధనకై అక్టోబర్ 11న బంద్‌కు పిలుపు



కొమురవెల్లి, అక్టోబర్ 06, మనం న్యూస్ః చేర్యాల రెవెన్యూ డివిజన్ సాధించే వరకు పోరాటాలు ఆపమని మండల జేఏసి అధ్యక్షులు పబ్బోజు రాములుచారి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ కాలనీలో వారు మాట్లాడారు. అన్ని అర్హతలు కలిగిన చేర్యాలను రెవెన్యూ డివిన్ చేయాలని, ఎన్నో ఉద్యమాలు చేస్తున్నా ఇందులో భాగంగా అక్టోబర్ 11న చేర్యాల, మద్దూరు, కొమురవెల్లి, దూల్మిట్ట మండలాల సంపూర్ణ బంద్‌కు ప్రజలందరూ సహకరించాలని జేఏసి కో ఛైర్మన్ పుర్మ ఆగంరెడ్డి, కొమురవెల్లి మండల జేఏసి అధ్యక్షులు పబ్బోజు రాములు పిలుపునిచ్చారు. శుక్రవారం కొమురవెల్లి మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బంద్‌కు సంబంధించిన కరపత్రాలు ఆవిష్కరించారు. బంద్‌లో ప్రజలందరూ స్వయంగా హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా చేర్యాలలో మధ్యాహ్నం 12 గంటలకు గాంధీ సెంటర్ నుండి వీరభద్ర సినామా టాకీస్ వరకు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష జేఏసి నాయకులు, అందె అశోక్, కాంగ్రెస్ యూత్ అధ్యక్షులు లింగంపల్లి శ్రీనివాస్, జెడ్పిటిసి లింగంపల్లి కనకరాజు, గీస లింగం, నాగమల్ల శ్రీనివాస్, మేడికుంట శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## మృతుల కుటుంబాలకు ఉప సర్పంచ్ పరామర్శ ఆర్థిక చేయూత

మిరుదొడ్డి, అక్టోబర్ 06, మనం న్యూస్ః అక్బర్‌పేట భూంపల్లి మండల పరిధిలోని రుద్రారం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన ఊస కుమార్, అకాల మరణం చెందిన శేరి కుమార్ కుటుంబాలను ఉప సర్పంచ్ గురుక పర్శరాములు పరామర్శించి ప్రగాడ సానుభూతి తె లుపుతూ ఇరు కుటుంబాలకు రూ. 3 వేల చొప్పున ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వారు మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. వారి కుటుంబాలకు ప్రభుత్వం నుండి అందే సంక్షేమ పథకాలు వచ్చేలా చొరవ తీసుకుంటామన్నారు. ఆయన వెంట వెంకట్, రామస్వామి, జగన్, బైరవ స్వామి, నాగరాజు, శేఖర్, యాదగిరి, మురళి, అశోక్, పర్శరాములు, శ్రీనివాస్, ప్రవీణ్‌తోపాటు తదితరులు ఉన్నారు.

## మహిళలకు బతుకమ్మ చీరల పంపిణీ



దౌల్తాబాద్, అక్టోబర్ 06, మనం న్యూస్ః దౌల్తాబాద్ మం డల పరిధిలోని మహ్మద్ షాపూర్ గ్రామంలో దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్రావు ఆదేశానుసారం మహిళలకు బతుకమ్మ పండుగకు చీరల పంపిణీ చేపట్టారు. గ్రామ బీజేపి నాయకులు మాట్లాడుతూ గ్రామంలోని మహిళలకు బతుకమ్మ పండుగను పురస్కరించుకొని చీరల పంపిణీ చేయడం జరిగిందన్నారు. కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి దుబ్బాక ఎమ్మెల్యే అభ్యర్థిగా మాధవనేని రఘునందన్‌రావును మరోసారి భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు రామస్వామి, మురళీధర్‌రెడ్డి, ప్రశాంత్, నవీన్, బాబు, బీజేపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## హరీష్‌రావే మా నాయకుడు



చిన్నకోడూరు, అక్టోబర్ 06, మనం న్యూస్ః తమ కష్టసుఖాలను తెలుసుకొని తమకు న్యాయం చేసే మంత్రి హరీష్‌రావే ఎప్పటికీ తమకు నాయకుడంటూ మండలంలోని ఈవెంట్స్ అసోసియేషన్ సభ్యులు, బైండ్ల సంఘం సభ్యులు అన్నారు. రాబోయే ఎన్నికలలో మా ఓట్లన్నీ హరీష్‌రావుకే అంటూ ఏకగ్రీవ తీర్మాణం చేసుకొని తీర్మాణ పత్రాన్ని జిల్లా పరిషత్ ఛైర్మన్ రోజాశర్మ, ఎంపిపి మాణిక్యరెడ్డి, పార్టీ మండల అధ్యక్షులు కాముని శ్రీనివాస్‌కు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన



చిన్నకోడూరు, అక్టోబర్ 06, మనం న్యూస్ః మండల కేంద్రమైన చిన్నకోడూరుతోపాటు రామంచ, పెద్దకోడూరు గ్రామాలలో జిల్లా పరిషత్ ఛైర్మన్ రోజాశర్మ, ఎంపిపి మాణిక్యరెడ్డిలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. రామంచలో గౌడ సంఘం భూమిపూజ, రూ. 20 లక్షలతో రెండు సిసి రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. పెద్దకోడూరులో రజక సంఘం శంకుస్థాపన చేసిన అనంతరం బతుకమ్మ చీరలు పంపిణీ చేసి మంత్రి హరీష్‌రావు సొంత నిధులతో ఉపాధిహామీ కూలీలకు టిఫిన్ బాక్సులను పంపిణీ చేశారు. విద్యుత్ కనెక్షన్‌లున్న ప్రతి ఇంటికి మూడు ఎల్ఈడి బల్బులను అందజేశారు. మండల కేంద్రమైన చిన్నకోడూరులోని ఎల్లమ్మ దేవాలయ ఆవరణలో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు ఉమేష్‌చంద్ర, సంతోషి విక్రమాదిత్య, బట్టు లింగమూర్తి, ఆయాగ్రామాల ఎంపిటిసిలు, పార్టీ మండల అధ్యక్షులు కాముని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ చీరలు పంపిణీ చేసిన సర్పంచ్ స్వామి గౌడ్



కొమురవెల్లి, అక్టోబర్ 06, మనం న్యూస్ః కొమురవెల్లి మండలంలోని రసూలాబాద్ గ్రామంలో సర్పంచ్ పచ్చిమడ్ల స్వామి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బతుకమ్మ చీరల పంపిణీలో భాగంగా గ్రామంలో మహిళలందరికీ శుక్రవారం బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ సురేష్, పంచాయతీ కార్యదర్శి కిరణ్, వార్డు సభ్యులు సునీత, ఖాజాబీ, గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షులు కనకయ్య, అంగన్‌వాడి టీచర్ భారతి, గ్రామస్తులు శ్రీనివాస్, మౌలానా, మహిళలు పాల్గొన్నారు.



## జనగామ నియోజకవర్గం

# బిఆర్ఎస్ అడ్డా

కొమురవెల్లి, అక్టోబర్ 06, మనం న్యూస్ః రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించి జనగామ ప్రజల తరుపున సీఎం కేసీఆర్‌కు కానుకగా అందిస్తామని కొమురవెలి బిఆర్ ఎస్ పార్టీ నాయకులు తెలిపారు. జనగామ నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా పల్లా రాజేశ్వర్‌రెడ్డిని కేసీఆర్ అధికార ప్రకటనకు ముందు కొమురవెల్లి పోలీస్ బొమ్మ చౌరస్తా వద్ద భారీగా బాణాసం చా కాల్చిసీఎం కేసీఆర్, మంత్రి హరీష్‌రావులకు అభినందనలు తెలిపారు. జనగామ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీకి కంచుకోటగా ఉందన్నారు. అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత బిఆర్ఎస్ పార్టీకే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల జెడ్పిటిసి సభ్యులు సిలివేరు సిద్ధప్ప, వైస్ ఎంపిపి కాయిత రాజేం దర్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సార్ల కిష్టయ్య, గొల్లపల్లికిష్టయ్య, తలారి కిషన్, ముత్యం నర్సింలు గౌడ్, బిఆర్ఎస్‌వి రాష్ట్ర నాయకులు ఏర్పుల మహేష్ , పిఎసిఎస్ డైరెక్టర్ బత్తిని నర్సింలు గౌడ్, నర్ర రఘువీరారెడ్డి, పుట్ట కనకరాజు, నర్సింగరావు, సార్ల సురేష్, సిలివేరు కనకమల్లేష్, బుడిగె రమేష్ గౌడ్, బచ్చల చందు, ఎండి. అర్షద్, అలీ, కొండ శ్రీధర్, అన్నెబోయిన సురేష్, ఎండి. షాదుల్లా తదితరులు పాల్గొన్నారు.

## దుబ్బాకను రెవెన్యూ డివిజన్‌గా ఏర్పాటు చేయాలి

### పట్టణంలో డివిజన్ సాధన కరపత్రాల పంపిణీ



దుబ్బాక టౌన్, అక్టోబర్ 06, మనం న్యూస్ః దుబ్బాక నియోజకవర్గ కేంద్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రెవెన్యూ డివిజన్ కేంద్రంగా ప్రకటించాలని దుబ్బాక రెవెన్యూ డివిజన్ జేఏసి ఇంచార్జ్ మాడబోయిన శ్రీకాంత్ ప్రభుత్వాన్ని కోరారు. దుబ్బాక నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కేవలం రెవెన్యూ డివిజన్ ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని, స్థానికంగా డివిజన్ స్థాయి అధికారులు ఉండాలని కోరారు. దివంగంత నేత శ్రీరాం వెంకన్నను ఆదర్శంగా తీసుకొని దుబ్బాక అభివృద్ధి కోసం రెవెన్యూ డివిజన్ మంజూరుకు కృషి చేయాలని శ్రీరాం వెంకన్న విగ్రహానికి వినతిపత్రం అందించారు. అదేవిధంగా దుబ్బాక పట్టణంలోని పలు దుకాణాల్లో దుబ్బాక రెవెన్యూ డివిజన్ ఏర్పాటు ఆవశ్యకతను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. అన్ని అరహతలు ఉన్న నియోజకవర్గ కేంద్రమైన దుబ్బాకను శాసన సభ ఎన్నికలలోపే రెవెన్యూ డివిజన్‌గా ప్రకటించాలని దుబ్బాక రెవెన్యూ డివిజన్ జేఏసి ప్రతినిధులు కోరారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజన్ జేఏసి సభ్యులు రాజేష్, రాజేందర్, సంతోష్, యాదగిరి, కృష్ణ, విష్ణు. చంద్రశేఖర్, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకొని

### అక్కెనపల్లి గ్రామం నుండి కానిస్టేబుళ్లుగా ఎంపికైన నలుగురు అభ్యర్థులు

### సీఎం, మంత్రి చిత్రపటాలకు పాలాభిషేకం



నంగునూరు, అక్టోబర్ 06, మనం న్యూస్ః మంత్రి హరీష్‌రావు సహకారంతో సిద్ది పేటలో ఉచిత కానిస్టేబుల్ శిక్షణ అందిపుచ్చుకొని నంగునూరు మండలం అక్కెనపల్లి గ్రామంలో కానిస్టేబుల్‌కు మామిడి రమేష్, అర్సం సాయికుమార్, పసులాది నాగారజు, ఎంటి సురేష్‌లు ఎంపికవడం పట్ల శుక్రవారం రైతుబంధు మండల అధ్యక్షులు బద్దిపడగ కృష్ణారెడ్డి, గ్రామ సర్పంచ్ శ్రీమంతుల వెంకటేశం, ఏఎంసి మాజీ వైస్ ఛైర్మన్ తిప్పని నాగేందర్‌లతో కలిసి సీఎం కేసీఆర్ మంత్రి హరీష్‌రావు చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. తమది నిరుపేద కుటుంబం కాగా మంత్రి హరీష్‌రావు ఉచిత కానిస్టేబుల్ శిక్షణ ద్వారా కష్టపడి కానిస్టేబుల్‌గా ఎంపికవడం పట్ల తమ కుటుంబంలో ఆనందాలు నిండాయన్నారు. మంత్రి హరీష్‌రావు అందించిన ఉచిత కానిస్టేబుల్ శిక్షణ తమకు మనోధైర్యాన్ని కల్పించిందన్నారు. అనంతరం కానిస్టేబుల్‌గా ఎంపికైన అభ్యర్థులకు గ్రామస్తుల సమక్షంలో శాలువాతో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు వెంకటేష్ గౌడ్, నాయకులు గుడికందుల శ్రీనివాస్, లకిడె రాజు, నాగారపు కృష్ణ, రాజయ్య, రాజేశం యువతీ యువకులు పాల్గొన్నారు.

## చేపల పెంపకంతో ఆర్థికాభివృద్ధి



కొండపాక, అక్టోబర్ 06, మనం న్యూస్ః చెరువులు, కుంటల్లో చేపలు పెంచడం ద్వారా మత్స్యకారులు ఆర్థికాభివృద్ధి సాధించే అవకాశం ఉంటుందని డిసిసిబి ఛైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి అన్నారు. కొండపాక గ్రామంలో బతుకమ్మ చెరువు, నల్ల చెరువులలో శుక్రవారం చేపపిల్లలను నీటిలోకి విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడు తూ ప్రభుత్వం వందశాతం సబ్సిడీతో మత్స్యకారుల ఆర్థికాభివృద్ధికై ఉచితంగా చెరువుల్లో చేప పిల్లలను విడుదల చేయడం జరుగుతుందని, కొద్ది కాలంలోనే అవి పెద్ద పెరిగిన అనంతరం వాటిని పట్టుకొని అమ్ముకోవడం ద్వారా ఆర్థికంగా నిలదొక్కుకోగలుగుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిట్టి మాధురిరెడ్డి, ఎంపిటిసిలు మంచాల అనసూయ కనకరాములు, ఆరుట్ల లక్ష్మి కనకయ్య, ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గణపురం మల్లేశం, రాజు, స్వామి, బండి చంద్రం, ముదిరాజ్ సభ్యులు పాల్గొన్నారు.

### ఉమ్మడి కొండపాక మండల బీజేవైయం అధ్యక్షులుగా దాసరి స్వామి



కొండపాక, అక్టోబర్ 06, మనం న్యూస్ః ఉమ్మడి కొండపాక మండలం బీజేవైయం అధ్యక్షులుగా మేదినీపూర్ గ్రామానికి చెందిన దాసరి స్వామి ని నియమిం చినట్లు మండల అధ్యక్షులు మ న్నెం శశిధర్‌రెడ్డి తెలిపా రు. ఈ సందర్భంగా దాసరి స్వామి మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి తనకు ఈ పదవి ఇచ్చినందుకు జిల్లా అధ్యక్షులు దూది శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా బీజేవైయం అధ్యక్షులు బొంగోని సురేష్, మండల ఇంచార్జ్ కుడిక్యాల రాములు, మండల అధ్యక్షులు మన్నెం శశిధర్‌రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు.

## సొంతింటి కల నెరవేర్చిన సీఎం కేసీఆర్



కొండపాక, అక్టోబర్ 06, మనం న్యూస్ః నిరుపేదల సొంతింటి కలను సీఎం కేసీఆర్ నెరవేర్చాడని ఎంపిటిసిల ఫోరం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవిందర్ అన్నారు. శుక్రవారం కుకునూరుపల్లి మండలం తిప్పారం గ్రామంలో ఇల్లు మంజూరైన లబ్ధిదారులకు మంజూరి సర్టిఫికేట్‌లు, దసరా పండుగకు ప్రభుత్వం అందించిన చీరలను యువకులకు కేసీఆర్ స్పోర్ట్స్ కిట్లు స్థానిక సర్పంచ్ కర్ర లక్ష్మితో కలిసి పంపిణీ చేశారు. నిరుపేదల కోసం తిప్పారంలో 105 ఇండ్ల మంజరు చేస్తూ ప్రభుత్వం అందించిన సర్టిఫికేట్‌లను లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అన్ని కులాలను అన్ని మతాలను గౌరవిస్తూ పండుగలకు పేద ప్రజల కోసం రంజాన్, క్రిస్మస్, బతుకమ్మ పండుగలకు బట్టలు పంపిణీ చేస్తున్నారన్నారు. యువకులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలనే ఉద్దేశంతో మొట్టమొదటిసారిగా రాష్ట్ర ప్రభుత్వం యువకులకు కేసీఆర్ క్రీడా కిట్లు అందించి యువకులను క్రీడా రంగంలో ప్రోత్సహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ కృష్ణ, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కర్ణాకర్, గ్రామప ఆర్టీ అధ్యక్షులు కోరె చరణ్, షాబుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## మున్నూరుకాపు కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి భూమిపూజ

### కిష్టంపేట సర్పంచ్ కర్నాకర్



కొమురవెల్లి, అక్టోబర్ 06, మనం న్యూస్ః సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు జనగామ నియోజకవర్గ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి కొమురవెల్లి మండలం కిష్టంపేట గ్రామ మున్నూరుకాపు సంఘానికి కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి రూ. 5 లక్షలు మంజూరు చేశారు. గ్రామ సర్పంచ్ బీమనపల్లి కరుణాకర్ చేతుల మీదుగా భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా కిష్టంపేట గ్రామం మున్నూరుకాపు కులస్తులు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే ఎన్నికల్లో తెరాస పార్టీకి అండగా ఉంటామని ఏకగ్రీవ తీర్మాణం చేశారు. ఈ కార్యక్రమంలో కిష్టంపేట గ్రామం, మున్నూరుకాపు కులస్తులు పాల్గొన్నారు.

### ముద్దాపూర్‌లో బిసిబంధు మంజూరు పత్రాల పంపిణీ



కొండపాక, అక్టోబర్ 06, మనం న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ఆర్థిక పురోగతికి వివిధ రకాల సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని బిఆర్ఎస్ సీనియర్ నాయకులు శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. కుకునూరుపల్లి మండలం ముద్దాపూర్ గ్రామంలో పలువురికి మంజూరైన బిసి బంధు మంజూరు పత్రాలను శుక్రవారం రోజున నాయకులు శ్రీకాంత్ లబ్ధిదారులకు అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిసిల కోసం ప్రత్యేక పథకాన్ని తీసుకువచ్చి వారి ఆర్థిక అభివృద్ధికి కృషి చేస్తున్న సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## మృతుని కుటుంబానికి బీజేపి నాయకుల చేయూత



మిరుదొడ్డి, అక్టోబర్ 06, మనం న్యూస్ః మిరుదొడ్డి మండల పరిధి లోని మల్లుపల్లి గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన కొమురయ్య కుటుంబాన్ని బీజేపి నాయకులు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలుపుతూ 50 కిలోల బియ్యాన్ని ఆర్ధిక సాయంగా అందించారు. ఈ సందర్భంగా మల్లుపల్లి ఉప సర్పంచ్ కనకరాజు మాట్లాడుతూ అనారోగ్యంతో కొమురయ్య మృతి చెందడం చాలా బాధాకరమన్నారు. మృతుని కుటుంబానికి ప్రభుత్వం వచ్చే సంక్షేమ పథకాలు అందేలా చొరవ తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఆయన వెంట బీజేపి నాయకులు చంద్రశేఖర్‌రెడ్డి, నవీన్‌కుమార్, కనకయ్య ,భానుచందర్, మహిపాల్, కిష్టయ్య, శ్రీనివాస్, స్వామి, నవీన్, మహేష్ తదితరులున్నారు.

## ఎంపి ప్రభాకర్‌రెడ్డిపై శ్రీనివాస్‌రెడ్డి వ్యాఖ్యలు సరికాదు

### రాజకీయ పబ్బం గడుపుకోవడానికే ఎంపిపై అనవసర విమర్శలు



మిరుదొడ్డి, అక్టోబర్ 06, మనం న్యూస్ః కాంగ్రెస్ పార్టీ నాయకులు చెరుకు శ్రీనివాస్‌రెడ్డి ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని బిఆర్ఎస్ రైతు విభాగం మండల అధ్యక్షులు ధర్మారం తీపిరెడ్డి దుర్గారెడ్డి అన్నారు. శుక్రవారం బిఆర్ఎస్ నాయకులతో కలిసి మిరుదొడ్డిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సోలిపేట సుజాత ఓటమికి కారణం కొత్త ప్రభాకర్‌రెడ్డి అని చెరుకు శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడడం హాస్యాస్పదంగా ఉందన్నారు. బిఆర్ఎస్‌లో చేరిన తర్వాత తనకు టికెట్ ఇవ్వకపోవడంతో మళ్లీ కాంగ్రెస్ పార్టీలో చేరి రాజకీయ పబ్బం గడుపుకోవడం కోసం కొత్త ప్రభాకర్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. ఇలాంటి విమర్శలు చేస్తే వచ్చే ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెప్తారని హెచ్చరించారు. ఈ సమావేశంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు తుమ్మల బాల్‌రాజు, మండల కో ఆప్షన్ సభ్యులు హైమద్, బిఆర్ఎస్ నాయకులు బాగులు, బద్దిపడగ దుర్గారెడ్డి, గొట్టం రాధాకృష్ణ, యాదగిరితోపాటు తదితరులు ఉన్నారు.

## త్వరలో బీజేపికి రాజీనామా

### బీజేపి మండల ఉపాధ్యక్షులు సురేందర్‌రెడ్డి



మిరుదొడ్డి, అక్టోబర్ 06, మనం న్యూస్ః బీజేపి పార్టీలో తనకు సముచిత స్థానం కల్పించడం లేదంటూ తాను బీజేపి పార్టీకి రాజీనామా చేస్తానని బీజేపి మండల పార్టీ ఉపాధ్యక్షులు సురేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం 'మనం' న్యూస్ తో ఆయన మాట్లాడుతూ బీజేపిపార్టీలో తాను గత పదిహేను సంవత్సరాలుగా పని చేస్తున్నప్పటికీ పార్టీ కార్యక్రమాలకు పిలవడం లేదన్నారు. లక్ష్మీనగర్ గ్రామ కార్యకర్తలతో కలిసి తన కార్యాచరణ ప్రకటించి ఇతర పార్టీలో చేరడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు.

# లక్ష్యం ఎంచుకుంటే జీవితంలో బంగారు భవిష్యత్తు

### -విద్యార్థులు బాగా చదివి గొప్పగా ఎదగాలి
### -కేసీఆర్ అల్పాహార పథకం ప్రారంభం
### -జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమా అగ్రవాల్



దుబ్బాక, అక్టోబర్ 06, మనం న్యూస్ః విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంచుకున్నట్లయితే జీవితంలో మంచి బంగారు భవిష్యత్తును చేరుకోవచ్చని జిల్లా అదనపు పాలనాధికారి గరిమా అగ్రవాల్ అన్నారు. శుక్రవారం రోజున విద్యార్థులకు సీఎం కేసీఆర్ ప్రవేశపెట్టిన అల్పాహార పథకాన్ని ఎంపిపి కొత్త పుష్పలత కిషన్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ గన్నె వనిత భూంరెడ్డి, మున్సిపల్ కమీషనర్ పాతూరి గణేష్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదివి భవిష్యత్తులో మంచి పేరు సంపాదించాలన్నారు. నిరుపేద కుటుంబాల విద్యార్థులు ఉదయం ఏమీ తినకుండానే పాఠశాలకు హాజరవుతున్నారని గ్రహించిన సీఎం కేసీఆర్ విద్యార్థుల కోసం అల్పాహార పథకం ప్రారంభించడం గర్వకారణంగా ఉందన్నారు. బాగా చదివి తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ప్రభుత్వ బాలికల పాఠశాలలో వంటశాల గది, మరుగుదొడ్లు, పాఠశాల ప్రహారీగోడ నిర్మాణాలు సరిగా లేవని విద్యార్థులు అడిషన్ కలెక్టర్ దృష్టికి తీసుకురాగా త్వరలోనే సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం ఎంపిపి మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పేద విద్యార్థుల కోసం అనేక పథకాలు తీసుకువస్తున్నారన్నారు. విద్యార్థులకు డిజిటల్ క్లాస్‌లు, ఆన్‌లైన్ క్లాస్‌లు కూడా ప్రభుత్వం విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ప్రవేశపెట్టడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. కానీ నేడు దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో అల్పాహార పథకాన్ని తీసుకువచ్చి నెంబర్‌వన్ ముఖ్యమంత్రిగా నిలిచాడన్నారు. విద్యార్థులు అల్పాహారంతో శరీరంలో కొంచెం శక్తి పెరుగుతుందని, దాని ద్వారా విద్యను అభ్యసించడానికి శక్తినిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ భాస్కర్‌శర్మ, ఎంఈఓ ప్రభుదాస్, ప్రధానోపాధ్యాయులు సత్యనారాయణరెడ్డి, కౌన్సిలర్లు దేవుని లలిత, ఆస యాదదిరి, ఎస్‌ఎంసి చైర్మన్ బాలరాజు, అంగన్‌వాడి టీచర్లు పాల్గొన్నారు.





# పేపర్ లీకేజీలు, పరీక్షల రద్దులో తెలంగాణ ముందు

### విద్యా వ్యవస్థలో ప్రభుత్వం విఫలం
### ఏబివిపి జిల్లా కన్వీనర్ బీరకాయల వివేక్



దుబ్బాక, అక్టోబర్ 06, మనం న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థులు, నిరుద్యోగులకు సక్రమంగా పరీక్షలు నిర్వహించకుండా పేపర్ లీకేజీలు, పరీక్షల రద్దు ప్రక్రియలతో దేశంలో ఏ రాష్ట్రం లేని విధంగా తెలంగాణ రాష్ట్రం ముందు వరుసలో నిలుస్తుందని ఏబివిపి సిద్దిపేట జిల్లా కన్వీనర్ బీరకాయల వివేక్ విమర్శించారు. ఏబివిపి రాష్ట్ర శాఖ పిలుపు మేరకు దుబ్బాకశాఖ ఆధ్వర్యంలో స్థానిక బస్టాండ్ వద్ద ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.ఈ సదర్భఃగా వారు మాట్లాడుతూ పేపర్ లీకులతో, పరీక్షల రద్దులతో మొదటి స్థానంలో నిలిచిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని, గ్రూప్ – 1 ప్రిఇలిమ్స్ పరీక్ష రెండవసారి రద్దు కావడం ప్రభుత్వ నిర్లక్ష్యపూరిత వైఖరికి నిదర్శనమని మండిపడ్డారు. గతంలో టిఎస్‌పిఎస్‌సి నిర్వహించిన గ్రూప్ –1, ఇతర ప్రశ్నాపత్రాలను అమ్ముకోవడానికి ప్రయత్నించి లక్షలాది మంది నిరుద్యోగుల జీవితాలను రోడ్డున పడేసిన రాష్ట్ర ప్రభుత్వం చేసిన అనేక ఉద్యమాల కారణంగా పరీక్షలను రద్దు చేసి రీ ఎగ్జామ్‌లో కూడా సరైనచర్యలు పాటించకుండా ఇష్టానుసారంగా పరీక్షను నిర్వహించడం సిగ్గుచేటన్నారు. ఓఎంఆర్ షీట్ ఇచ్చి అసైంటిఫిక్‌గా పరీక్షను నిర్వహించడం కారణంగా పులువురు అభ్యర్థులు కోర్టును ఆశ్రయించడంతో రెండోసారి గ్రూప్ – 1 పరీక్ష రద్దు చేయడం జరిగిందన్నారు. ప్రశ్నాపత్రాల్లో తప్పులు దొర్లే విధంగా వ్యవహరించడం, ఏదో ఒక రకంగా కోర్టు ద్వారా పరీక్షను రద్దు చేయించి ఉద్యోగా భర్తీని ఆపడం కోసం ప్రభుత్వం కుట్ర పన్నుతుందన్నారు. ప్రభుత్వం వెంటనే టిఎస్‌పిఎస్‌సిని ప్రక్షాళన చేయాలని ఏబివిపి తరుపున కోరుతున్నామన్నారు. నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతున్న ప్రభుత్వానికి ప్రజలను పాలించే అర్హత లేదన్నారు. పరీక్షల నిర్వహణలో పూర్తిగా విఫలమైన సీఎం కేసీఆర్ బహిరంగంగా క్షమాపణ చెప్పి తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభాస్, అజయ్, ప్రసాద్, అభిమార్, సాయి, రత్నం విద్యార్థులు పాల్గొన్నారు.

# వచ్చే ఎన్నికల్లో దుబ్బాకలో ఎగిరేది కాషాయ జెండానే



### బీజేపిలో చేరిన వారికి ఎమ్మెల్యే రఘునందన్‌రావు సాదర స్వాగతం

మిరుదొడ్డి, అక్టోబర్ 06, మనం న్యూస్ః రానున్న ఎన్నికల్లో దుబ్బాక నియోజకవర్గంలో కాషాయ జెండా ఎగురవేయడం కోసం ప్రతి కార్యకర్త సైనికునిలా పని చేయాలని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు అన్నారు. శుక్రవారం మిరుదొడ్డి గ్రామానికి చెందిన కురుమ సంఘం సభ్యులు మొగుల్ల కొమురయ్య ఆధ్వర్యంలో సుమారు 30 మంది ఎమ్మెల్యే సమక్షంలో బీజేపి పార్టీలో చేరగా పార్టీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో దుబ్బాకలో బీజేపి పార్టీ జెండా ఎగరవేయడం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. తెరాస ప్రభుత్వం చేస్తున్న అవినీతిని ఎండగట్టి కేంద్రం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. చేరిన వారిలో బీరయ్య, రాజేష్, మల్లయ్య, నాగరాజు, శ్రీను, రాములు, ఎల్లయ్య,, నర్సయ్య, చందు, కోటి తోపాటు తదితరులున్నారు.

# విద్యార్థులకు వరం 'అల్పాహారం'



ప్రారంభించిన ఎమ్మెల్యే సతీశ్

పొద్దుగాల విద్యార్థుల పస్తులకు చెల్లు

రూ.2.48 కోట్లతో పలు పనులకు

శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు

పేదల కోసం సీఎం కేసీఆర్ వినూత్న పథకం

కేసీఆర్ పాలనలో అన్నీ సంచలనాలే.....

హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్



కోహెడ,అక్టోబర్ 6,(మనం న్యూస్)ః విద్యార్థులకు పొద్దుగాల పూట పస్తులకు ఇక కాలం చెల్లిందని, సీఎం కేసీఆర్ మానవతా దృక్పథంలో అమలు చేసిన ముఖ్యమంత్రి అల్పాహార పథకంతో పాఠశాలల్లోని విద్యార్థులకు నిత్యం ఉదయం అల్పాహారం అందుతుందని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్ అన్నారు. మండలంలోని బస్వాపూర్ గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో 'సీఎం బ్రేక్‌ఫాస్ట్' పథకాన్ని ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ ప్రారంభించి విద్యార్థులతో కలిసి అల్పాహారం చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చక్కని చదువు కోసం ఉదయాన్నే విద్యార్థుల కడుపు నింపాలన్న గొప్ప సంకల్పంతో సీఎం కేసీఆర్ ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పథకం ''సీఎం బ్రేక్‌ఫాస్ట్'' అని అన్నారు. ఆహా...అద్భుతమైన అల్పాహార మెనూ బ్రేక్‌ఫాస్ట్‌ను అందరూ ఆశ్చర్యపోయేలా ప్రభుత్వం మెనూను సిద్ధం చేసిందని ఆయన తెలిపారు. మిల్లెట్ ఇడ్లీ, ఇడ్లీ సాంబార్, ఉప్మా, పూరి, టమాటా బాత్, కిచిడీ, పొంగల్, పోహా, వెజిటబుల్ పలావ్, రకరకాల టిఫిన్లను అందిచనున్నదని ఆయన పేర్కొన్నారు. ప్రభుత్వం ఇప్పటికే విద్యార్థులకు మధ్యాహ్న భోజనం, స్నాక్స్, కోడిగుడ్లను అందిస్తున్న విషయం తెలిసిందే అన్నారు. తెలంగాణ సిద్ధించాక విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చామన్నారు. సీఎం కేసీఆర్ ప్రత్యేక చొరవతో ఎన్నో గొప్ప సంస్కరణలు చేశామన్నారు. ఇప్పుడు మరో ముందడుగు వేసి చారిత్రాత్మక నిర్ణయం తీసుకున్నామని ఆయన తెలిపారు. దేశంలోనే తొలిసారిగా 1 నుంచి 10 వ తరగతి విద్యార్థులకు సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకానికి శ్రీకారం చుట్టామన్నారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.672 కోట్లు ఖర్చు చేస్తున్నదన్నారు. సన్న బియ్యంతో భోజనం వారానికి మూడు గుడ్లు అందిస్తున్నామని ఆయన తెలిపారు. సన్న బియ్యం కోసం రూ.187 కోట్లు, గుడ్ల కోసం రూ.120 కోట్లు రాష్ట్ర ప్రభుత్వం అదనంగా భరిస్తుందన్నారు. రూ.32 కోట్లు వెచ్చించి ఐరన్ సూక్ష్మ పోషకాలతో కూడిన రాగి జావను అందిస్తున్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ కొక్కుల కీర్తి-సురేశ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ తిప్పారపు జ్యోతి-శ్రీకాంత్, జిల్లా వైద్యాధికారి కాశీనాథ్, డిప్యూటీ డిఎమ్‌హెచ్‌వో సౌమ్య, వైద్యాధికారి నిమ్రా, ప్యాక్స్ చైర్మన్ పేర్యాల దేవేందర్ రావు, కోహెడ సర్పంచ్ పేర్యాల నవ్య, ఉప సర్పంచ్ అశోక్, బీఆర్ఎస్ మండల యువత అధ్యక్షుడు జాలిగం శంకర్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఆయా మండల శాఖ అధికారులు, తదితరులున్నారు.

**సీఎం కేసీఆర్ పాలనలో అన్నీ సంచలనాలే...........**
**హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్**

సీఎం కేసీఆర్ ఎవరి ఊహలకూ అందని రీతిలో అందిస్తున్న పాలనలో అన్నీ సంచలనాత్మకాలే, తొమ్మిదేండ్లుగా జోరుగా కొనసాగుతున్న అభివృద్ధి, సంక్షేమమే అందుకు నిదర్శనం అని ఎమ్మెల్యే సతీశ్ కుమార్ అన్నారు. మండలంలోని నాగసముద్రాల గ్రామంలో రూ.20 లక్షలతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని, కోహెడ మండల కేంద్రంలో రూ.22 లక్షలతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాన్ని, ప్రైమరీ ప్రభుత్వ పాఠశాలలో మన ఊరు మన బడి పథకం కింద రూ.32.65 లక్షల వ్యయంతో నిర్మించిన డైనింగ్ హాల్, కిచెన్ షెడ్, టాయిలెట్ బ్లాక్, కాంపౌండ్ వాల్‌ను, రూ.12 లక్షలతో నిర్మించిన మహిళా సమాఖ్య భవనాన్ని, బస్‌షెల్టర్, మోడల్ స్కూల్ బస్‌ను ప్రారంభించిన అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో బతుకమ్మ చీరలను పంపిణీ చేసారు. మండల పరిషత్ ప్రైమరీ స్కూల్‌లో మన ఊరు మన బడి పథకం కింద రూ.43.45 లక్షలతో నిర్మించిన డైనింగ్ హాల్, కిచెన్ షెడ్, టాయిలెట్ బ్లాక్, కాంపౌండ్ వాల్, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రూ.98.77 లక్షలతో నిర్మించిన డైనింగ్ హాల్, కిచెన్ షెడ్, టాయిలెట్ బ్లాక్, కాంపౌండ్ వాల్, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సిఎస్‌సి మీ సేవ సెంటర్‌ను ప్రారంభించారు. అనంతరం రూ.20 లక్షలతో నిర్మించనున్న ఓవర్ హెడ్ వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన, బీరప్ప దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అన్ని రంగాల అభివృద్ధితో పాటు వైద్యారోగ్య సేవల్లోనూ యావత్ దేశానికే తెలంగాణ ఆదర్శంగా నిలుస్తోందన్నారు. మారుమూల ప్రాంతాలకు వైద్య సేవలు విస్తరించాలనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ పల్లె, బస్తీ దవాఖానలను ఏర్పాటు చేస్తున్నారని ఆయన గుర్తు చేసారు. అభివృద్ధిలో మనతో సరితూగే రాష్ట్రమే లేదని రాబోయే రోజుల్లో మరిన్న అద్భుతాలు సృష్టించుకుందామని ఆయన తెలిపారు.



## గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

### ఎంపి సహకారంతో నియోజకవర్గంలో గ్రామాలు అభివృద్ధి

### మోతె సర్పంచ్ కాలేరు శ్రీనివాస్



మిరుదొడ్డి, అక్టోబర్ 06, మనం న్యూస్ః గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుం దని మోతె సర్పంచ్ కాలేరు శ్రీని వాస్ అన్నారు. శుక్రవారం అక్బర్‌పే ట భూంపల్లి మండల పరిధిలోని మోతె గ్రామంలో బిఆర్ఎస్ నాయ కులతో కలిసి వైకుంఠధామాన్ని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ సీఎం కేసీఆర్ సారథ్యంలో పట్టణాలకు ధీటుగా గ్రామాలు ఎంతగానో అభివృద్ధి చెందాయన్నారు. ఎంపి సహకారంతో గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకోవడం జరిగిందన్నారు. రానున్న ఎన్నికల్లో దుబ్బాక బిఆర్ఎస్ అభ్యర్థి కొత్త ప్రభాకర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలింపించుకొని మోతె గ్రామాన్ని మరింత అభివృద్ధిపథంలో తీసుకువెళ్తామన్నారు. ఈకార్యక్రమంలో ఉప సర్పంచ్ మానస రంజిత్, చంద్రం, అంజయ్య, రాజేశ్వర్, బాపురెడ్డి, మురళి, రమేష్, బాల్‌నర్సాగౌడ్, లింగం, భూపాల్, ప్రభాకర్, బాల్‌లింగంతోపాటు మోతె గ్రామస్తులు ఉన్నారు.

## ఎంపి ప్రభాకర్‌రెడ్డి కృషితో

## యువతకు లెర్నింగ్ లైసెన్స్‌ల పంపిణీ

### ద్విచక్ర వాహనదారులు

### తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలి



మిరుదొడ్డి, అక్టోబర్ 06, మనం న్యూస్ః దుబ్బాక నియోజకవర్గ యువతీ యువకులకు డ్రైవింగ్ లైసెన్స్‌తోపాటు హెల్మెట్‌ను అందజేయడం హర్షించదగ్గ విషయమని బిఆర్ఎస్ పార్టీ సీనయర్ నాయకులు సిద్ధి భూపతి గౌడ్ అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మల్లుపల్లి గ్రామంలో సుమారు 115 మందికి లెర్నింగ్ లైసెన్స్‌తో పాటు 60 మందికి హెల్మెట్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనంపై వాహనదారులు వెళ్లేటప్పుడు లైసెన్స్‌తోపాటు హెల్మెట్ ధరించాలనే ఉద్దేశంతో ఎంపి ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. ఇప్పటికైనా వాహనదారులు రోడ్డుపై వెళ్లేటప్పుడు వాహనానికి సంబం దించిన కాగితాలతో పాటు డ్రైవింగ్ లైసెన్స్ హెల్మెట్ ధరించాలన్నారు. ఎంపి ప్రభాకర్‌రెడ్డి తన సొంత ఖర్చులతో లైసెన్స్‌తోపాటు హెల్మెట్‌లు అందజేయడం జరుగుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు నర్సిం హారెడ్డి, ధర్మయ్య, రాజిరెడి, నారాయణరెడ్డి, మల్లేశం, రాం రెడ్డి, అరుణ్ కుమార్, స్వామి, రాజేష్, శేఖర్‌తోపాటు తదితరులున్నారు.

## విజృంభిస్తున్న విష జ్వరాలు

### పట్టించుకోని మున్సిపల్

### కౌన్సిలర్ పున్న లావణ్య-సది



హుస్నాబాద్,అక్టోబర్ 6 ,(మనం న్యూస్)ః గత కొద్ది రోజు లుగా ప్రబలుతున్న విష జ్వరాలతో పట్టణ ప్రజలు వణికిపోతున్నారని కౌన్సిలర్ పున్న లావణ్య - సది అన్నారు. శుక్రవారం మీడియాకు ఆమె ఒక ప్రకటన విడుదల చేసారు. చిన్న పిల్లల నుండి వృద్ధుల వరకు విష జ్వరాల బారిన పడిన మంచానికే పరిమితమవుతున్నారు. సకాలంలో వైద్యం అందక రోగులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రైవేట్ ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నా జ్వరం తగ్గక పోవడంతో హుస్నాబాద్ ప్రభుత్వాసుపత్రికి, కరీంనగర్, సిద్దిపేట ఆసుపత్రులకు వెళుతున్నారని ఆమె తెలిపారు. బస్తీల్లో వైద్య శిభిరాలు ఏర్పాటు చేసి చికిత్స అందించాలని ఆమె కోరారు. వర్షాలు, పారిశుద్ధ్య లోపం కారణంగా పట్టణంలో సీజనల్ వ్యాధులు ప్రబలుతున్నాయన్నారు. జ్వరాలతో ఆసుపత్రుల్లో చేరుతున్న వారి సంఖ్య నానాటికీ పెరుగుతోందన్నారు. ఇంత జరుగుతున్నా పురపాలక సంఘం చైర్‌పర్సన్ ఆకుల రజిత, మున్సిపల్ కమీషనర్ రాజశేఖర్‌లు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం బాధకరమన్నారు. నామ మాత్రపు పట్టణ పరిశుభ్రత పేరుతో ఫోటో షుట్‌లు నిర్వహించి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని ఆమె ఆరోపించారు. పారిశుద్ధ్య నిర్వహణలో పూర్తిగా విఫలమయ్యారని ఆమె మండిపడ్డారు. ఇప్పటికైనా ప్రజలకు భరోసా కల్పించేందుకు పారిశుద్ధ్య నిర్వహణ పై చర్యలు చేపట్టాలని ఆమె డిమాండ్ చేసారు.

## తెల్లాపూర్ మున్సిపాలిటీలో అభివృద్ధిపనులకు శంకుస్థాపన

### ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి



రామచంద్రాపురం, అక్టోబర్ 06, మనం న్యూస్ ప్రతినిధిః తెల్లాపూర్ మున్సిపాలిటీలోని జెడ్పి ఉన్నత పాఠశాలలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అల్పాహార కార్యక్రమం తెల్లాపూర్ మున్సిపల్ ఛైర్మన్ లలిత సోమిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.తాడిపరి మున్సపాలిటీలోని వివిధ వార్డుల్లో అభివృద్ధి పనులకు సిసి రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు అందించి అల్పాహార విందు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్డాతూ రాష్ట ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల పట్ల ఎంతో బాధ్యతగా ఉందన్నారు. ప్రతి విద్యార్థి బాగా చదువుకోవాలని, పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దాల్సిన బాధ్యత ఉపాధ్యాయులపై ఉందన్నారు. మున్సిపాలిటీలో ఎక్కడ ఏ సమస్య ఉన్నా తీరుస్తామని ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ లలిత సోమిరెడ్డి, వైస్ ఛైర్మన్ బాలగోని రాములు గౌడ్, కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఆడపడుచులకు అండగా సీఎం కేసీఆర్

### మున్సిపల్ కౌన్సిలర్ చంద్రారెడ్డి



జిన్నారం, అక్టోబర్ 06, మనం న్యూస్ః తెలంగాణ రాష్ట్ర ఆడపడుచులకు సీఎం కేసీఆర్ పెద్దన్నగా మారి ప్రతి ఏటా దసరా పండుగ కానుకగా బతుకమ్మ చీరలు పంపిణీ చేస్తున్నట్లు బొల్లారం మున్సిపాలిటీ కౌన్సిలర్ వి. చంద్రారెడ్డి అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీలో 4, 5, 16 వార్డుల్లో ఏర్పాటు చేసిన బతుకమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని చీరలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ మహిళలకు పెద్దన్నగా మారి దసరా కానుకగా బతుకమ్మ చీరలను ప్రతి ఏటా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మహిళా సంక్షేమానికి ప్రభుత్వం ఎన్నో పథకాలను అమలు చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరు కేసీఆర్ ప్రభుత్వాన్ని నిండు మనసుతో ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ నిహారిక, రాధా రఘు, నాయకులు గోపాల్‌రెడ్డి, శేఖర్, నరసింహ, విజయ, సాయి, కాంతమ్మ, ఇందు మహిళలు పాల్గొన్నారు.

# అబ్బురపడేలా అద్భుత ప్రగతి

- అగ్నిమాపక కేంద్రం..మాతా శిశు కేంద్రాలు వచ్చాయి
- అన్ని రంగాల్లో 'హుస్నాబాద్' అభివృద్ధి
- మరోసారి హ్యాట్రిక్ కొట్టనున్న కేసీఆర్
- హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్ కుమార్

హుస్నాబాద్,అక్టోబర్ 6,(మనం న్యూస్)ః హుస్నాబాద్ అభివృద్ధి అబ్బుర పడేలా అద్భుత ప్రగతి సాధించినమని హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్ అన్నారు. పట్టణ కేంద్రంలోని ఏడవ వార్డు బిఎల్ఆర్ నగర్‌లో రూ.25 లక్షల వ్యయంతో నిర్మించిన పార్క్‌ను ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ ప్రారంభించి అనంతరం రూ.20 లక్షల వ్యయంతో నిర్మించనున్న ఆరోగ్య ఉపకేంద్రానికి శంకుస్థాపన, వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో శాశ్వత అగ్నిమాపక కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రంగాల్లో ''హుస్నాబాద్'' పట్టణాన్ని అభివృద్ధి చేస్తున్నామని ఆయన స్పష్టం చేసారు. తొందరగా అభివృద్ధి చెందుతున్న పట్టణాల్లో మన హుస్నాబాద్‌కు జాతీయ స్థాయిలో అవార్డు వచ్చిందన్నారు. హుస్నాబాద్ పట్టణంలో 2014 కు ముందు రోడ్లన్నీ గుంతలమయంగా ఉండేవన్నారు. గల్లీ గల్లీకి రోడ్లు వేయించిన ఘనత బీఆర్ఎస్ సర్కార్‌దే అన్నారు. త్రాగునీరు కోసం బిందెలు పట్టుకొని మహిళలు బావుల, బోర్ల దగ్గరికి వెళ్లే పరిస్థితి





ఉండేదని ఆయన గుర్తు చేసారు. మిషన్ భగీరథ పథకంలో ఇంటి ఇంటికి నీళ్లు ఇవ్వడంతో నీటి సమస్య తీరిపోయిందన్నారు. హుస్నాబాద్ పట్టణాన్ని నగర పంచాయతీ నుండి మునిసిపాలిటీగా అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. అంతే కాకుండా వేగవంతంగా అభివృద్ధి చెందుతున్న పట్టణాల్లోనే హుస్నాబాద్ ప్రథమం అని అందుకే జాతీయ స్థాయిలో అవార్డు లభించిందన్నారు. పట్టణ కేంద్రంలో డిగ్రీ కళాశాల, ఉమెన్స్ హాస్టల్, టిటిసి భవనం, డయాలసిస్ సెంటర్, ఓపెన్ జిమ్, ఎల్లమ్మ చెరువు పునరుద్దరణ, సుందరీకరణ, బస్తీ దవాఖాన, సోషల్ వెల్ఫేర్ గురుకులం, ఎస్టీ గురుకులం, మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్, మున్సిపల్ కార్యాలయం, పాలిటెక్నిక్ కాలేజ్, సిసి రోడ్లు, డ్రైనేజీలు, ఇంటిగ్రేటెడ్ మార్కెట్, ఏసీపీ కార్యాలయం, ఏడి ఎలక్ట్రికల్ కార్యాలయం మరెన్నో తీసుకువచ్చామని ఆయన తెలిపారు. హుస్నాబాద్ ఆసుపత్రి 30 పడకల నుండి 50 పడకల వరకు సామర్థ్యం పెంచామన్నారు. మాతా శిశు సంరక్షణ కేంద్రంతో పాటు హుస్నాబాద్ మున్సిపాలిటీని అభివృద్ధి చేసామన్నారు. వ్యవసాయ మార్కెట్ యార్డు ఆవరణలో శాశ్వత అగ్నిమాపక కేంద్రాన్ని ప్రారంభించుకోవడం జరిగిందన్నారు. అగ్నిమాపక కేంద్రంలో ఒక ఫైర్ ఇంజన్ వాహనం, 18 మంది శాశ్వత అగ్నిమాపక సిబ్బందిని సీఎం కేసీఆర్ మంజూరు చేసారని ఆయన కొనియాడారు. కేసీఆర్ దూర దృష్టితో ఎంతో అభివృద్ధి జరుగుతుందన్నారు. రాష్ట్రంలో మరోసారి కేసీఆర్ సీఎం అవుతారని ఆయన ధీమావ్యక్తం చేసారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజిత, వైస్‌చైర్‌పర్సన్ అయిలేని అనితారెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఎడబోయిన రజిని, కౌన్సిలర్ బొజ్జ హరీశ్, తదితరులున్నారు.

## విద్యార్థులకు మరింత పౌష్టికాహారం

### పాఠశాలల్లో సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకం ప్రారంభం

### జెడ్పి ఛైర్‌పర్సన్ రోజాశర్మ

సిద్దిపేట రూరల్, అక్టోబర్ 06, మనం న్యూస్ః ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన చదువుతోపాటు మంచి ఆరోగ్యాన్ని అందిచేందుకు పౌష్టికాహారాన్ని అందించాలనే సదుద్దేశంతో సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని తీసుకురావడం జరిగిందని జెడ్పి ఛైర్మన్ రోజాశర్మ అన్నారు. మంత్రి హరీష్‌రావు ఆదేశాల మేరకు ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో డిఈఓ శ్రీనివాస్‌రెడ్డి, మున్సిపల్ కమీషనర్ సంపత్ కుమార్, చైర్మన్ మంజులతో కలిసి సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకాన్ని ప్రారంభించారు. ఈ





సందర్భంగా రోజాశర్మ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు బలోపేతమయ్యాయని, అన్ని మౌలిక వసతులతో విద్యార్థులకు చదువును అందిస్తూ మధ్యాహ్న భోజన పథకాన్ని అందిస్తున్నామని, ఇప్పుడు అల్పాహారాన్ని అందించి విద్యార్థుల్లో మరింత ఉత్తేజాన్ని తీసుకురావడం జరుగుతుందన్నారు. పేద విద్యార్థులకు సంపూర్ణ ఆరోగ్యానికి ఆహారాన్ని అందించడం ద్వారా చదువులో రాణిస్తారన్నారు. సీఎం కేసీఆర్ అల్పాహార పథకాన్ని తీసుకురావడం దేశంలోనే చారిత్రాత్మక విజయమన్నారు. ఏ రాష్ట్రంలో లేని ఈ పథకం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. సీఎం బ్రేక్‌ఫాస్ట్ పథకం ద్వారా సుమారు 800 మంది విద్యార్థులకు పాఠశాలలో అల్పాహారాన్ని అందిస్తున్నట్లు ప్రిన్సిపల్ మనోహర్ తెలిపారు. రాష్ట్ర స్థాయి ఖోఖోలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన అభినయశ్రీ, రేణుక అనే విద్యార్థులను బహుమతులతో అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ జంగిటి కనకరాజు, కౌన్సిలర్ పయ్యావుల పూర్ణిమ, మాజీ ఛైర్మన్ రాజనర్సు, బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్య

దౌల్తాబాద్, అక్టోబర్ 06, మనం న్యూస్ః మద్యానికి బానిసై వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన మండ పరిధిలోని దీపాయంపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన చిక్కుడు స్వామి (48) గత ఐదు సంవత్సరాలుగా మద్యానికి బానిసై గురువారం తన వ్యవసాయ పొలం వద్ద ఉరి వేసుకొని



ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి కుమారుడు ప్రదీప్ ఫిర్యాదు దౌల్తాబాద్ ఎస్ఐ చైతన్య కుమార్‌రెడ్డి కేసు నమోదు చేసుకొని శవ పంచనామా నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య పిల్లలు ఉన్నారు.



## గ్రామ పంచాయతీలకు స్పోర్ట్స్ కిట్ల అందజేత

### ఎంపిపి రవిందర్ గౌడ్



జిన్నారం, అక్టోబర్ 06, మనం న్యూస్ః జిన్నారం మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులకు స్పోర్ట్స్ కిట్‌లు అందించినట్లు ఎంపిపి రవిందర్ గౌడ్ తెలిపారు. యువతీ యువకులు క్రీడా రంగంలో మంచి నైపుణ్యం సాధించి గ్రామాలకు, జిన్నారం మండలానికి మంచి పేరు ప్రతిష్టలు తీసుకురావాని కోరుకుంటున్నాన న్నారు. అలాగే స్పోర్ట్స్ కిట్‌తో రాష్ట్ర స్థాయిలో జాతీయ స్థాయిలో యువతీ యువకులు ముందుకెళ్లి మండలానికి జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావాలన్నారు. అనంతరం మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సూపరిండెంట్ , కార్యదర్శులు, సర్పంచ్ జనార్ధన్, ఉప సర్పంచ్ రమేష్, నాయకోటి లక్ష్మణ్‌రావు, సురేష్, ఆది మల్లేష్, యెనగండ్ల నరేందర్ యువకులు, మహిళలు పాల్గొన్నారు.

## బతుకమ్మ చీరలు స్పోర్ట్స్ కిట్‌లు పంపిణీ చేసిన చింతా ప్రభాకర్



సంగారెడ్డి, అక్టోబర్ 06, మనం న్యూస్ః సంగారెడ్డి జిల్లా కంది మండల కేంద్రంలో శుక్రవారం ఎంపిడిఓ కార్యాలయంలో మహిళలకు బతుకమ్మ చీరలు, యువతకు స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేశారు. అనంతరం టిఎస్‌హెచ్‌డిసి ఛైర్మన్ చింతా ప్రభాకర్ మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధిలో దేశానికే ఆదర్శంగా నిలుస్తుందన్నారు. ముఖ్యమంత్రిగా మూడోసారి సీఎం కేసీఆర్‌కు మీ ఆశీర్వాదం ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సిడిసి ఛైర్మన్ కసాల బుచ్చిరెడ్డి, ఎంపిపి సరళ పుల్లారెడ్డి, జెడ్పిటిసి కొండల్‌రెడ్డి, ఆత్మ కమిటీ ఛైర్మన్ కృష్ణ గౌడ్, ఏఎంసి ఛైర్మన్ ప్రభు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అలయన్స్ ఆధ్వర్యంలో మెంటల్ హెల్త్ వీక్ కార్యక్రమం



సిద్దిపేట రూరల్, అక్టోబర్ 06, మనం న్యూస్ః అలయన్స్ ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం అక్టోబర్ 4 నుండి 10వ తేదీ వరకు మెంటల్ హెల్త్ వీక్‌లో భాగంగా అలయన్స క్లబ్, లయన్స్ క్లబ్ సంయుక్తంగా శ్రీ నిలయంలో మెంటల్ హెల్త్ వీక్ నిర్వహించనున్నట్లు జిల్లా గవర్నర్ సోమ వనజ తెలిపారు. ఈ సందర్భంగా మానసికంగా కుటుంబ, వృత్తి, వ్యాపార వ్యహార, ఆహార ఆరోగ్య సంబంధిత విషయంలో మనసు ప్రశాంతంగా ఉండే విధంగా వివిధ రకాల సమస్యల నుండి పరిష్కార మార్గాల గురించి డా. ఆదిత్య కష్యప్ లయన్ మామిడాల శ్రీనివాస్‌చే అన్ని రకాల వయసు వారికి అర్థమయ్యే విధంగా పరిష్కార మార్గాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇంటర్నేషనల్ కమిటీ ఛైర్మన్ ఆత్మ రాములు, వైకుంఠం, అంజయ్య, జిల్లా కార్యవర్గ సభ్యులు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు సత్యనారాయణ, కార్యదర్శి చంద్రశేఖర్‌తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# అల్పాహారంతో పోషక విలువలు పెంపు

### టిఎస్‌హెచ్‌డిసి ఛైర్మన్ చింతా ప్రభాకర్, జిల్లా కలెక్టర్ శరత్

సంగారెడ్డి, అక్టోబర్ 06, మనం న్యూస్ః అల్పాహారం తీసుకోవడం ద్వారా పిల్లల్లో పోషకాహార లోపం తగ్గి, విద్యార్థుల చదువు మరింత మెరుగుపడుతుందని టిఎస్‌హెచ్‌డిసి ఛైర్మన్ చింతా ప్రభాకర్ అన్నారు. సంగారెడ్డి పట్టణం పోతిరెడ్డిపల్లి జెడ్పి ఉన్నత పాఠశాలో సీఎం కేసీఆర్ ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సీఎం అల్పాహార పథకాన్ని శుక్రవారం ప్రారంభించారు. చింతా ప్రభాకర్, కలెక్టర్ శరత్, ఎస్సీ ఎస్టీ కమీషన్ ఛైర్మన్ బక్కి వెంకన్న విద్యార్థులతో కలిసి అల్పాహార విందు స్వీకరించారు. అనంతరం చింతా ప్రభాకర్ మాట్లాడుతూ ఈ పథకం పిల్లల్లో పోషకాహార లోపం తగ్గి విద్యార్థుల చదువు





మరింత మెరుగుపడుతుందన్నారు. పౌష్టికహార లోపాన్ని తగ్గించడం, విద్యార్థుల ఆరోగ్యం , పెరుగుదలను మెరుగుపరచడం ముఖ్య లక్ష్యమన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఉదయం తీసుకునే అల్పాహారంతో శారీరక శక్తి, మానసిక చైతన్యం లభిస్తుందన్నారు. జిల్లాలో 1277 ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అల్పాహారం అందించనునన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఈఓ వెంకటేశ్వర్లు, మున్సిపల్ కమీషనర్ సుజాత, సిడిసి ఛైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, కంది ఎంపిపి సరళ పుల్లారెడ్డి, జెడ్పిటిసి కొండల్‌రెడ్డితోపాటు తదితరులు పాల్గొన్నారు.

## జివిఆర్ ఎంటర్‌ప్రైజెస్ సౌజన్యంతో రూ.3.46 కోట్ల అభివృద్ధి పనులు

### ప్రారంభించిన ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి

పటాన్‌చెరు, అక్టోబర్ 06, మనం న్యూస్ః పటాన్‌చెరు మండల పరిధిలోని ఇంద్రేశం గ్రామంలో జివిఆర్ ఎంటర్‌ప్రైజెస్ సంస్థ సహకారంతో రూ.1.30 కోట్ల వ్యయంతో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులను ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. అనంతరం మహిళలకు బతుకమ్మ చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ ఏర్పడక ముందు, ఏర్పడిన తర్వాత సంక్షేమాన్ని ప్రజలు గమనించాలన్నారు. గర్భిణీ స్త్రీ నుండి పండు ముసలవ్వ వరకు ప్రతి ఒక్కరికి వివిధ సంక్షేమ పథకాల ద్వారా ఆర్థికంగా అండగా నిలవడంతోపాటు బిసిబంధు,



మైనార్టీబంధు పథకాల ద్వారా ఆర్థిక అభ్యున్నతికి తోడ్పాటు అందిస్తున్న వ్యక్తి సీఎం కేసీఆర్ అన్నారు. వచ్చే ఎన్నికల్లో ప్రతిపక్షాలకు చెంపపెట్టులా బిఆర్‌ఎస్ పార్టీకి హ్యాట్రిక్ విజయం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# సాఫ్ట్‌స్కిల్ డెవలప్‌మెంట్‌పై ఒక రోజు వర్క్‌షాప్

### హాజరైన రిటైర్డ్ ఐజిపి ఆనంద్ వర్ధన్ శుక్ల

సిద్దిపేట అర్బన్, అక్టోబర్ 06, మనం న్యూస్ః నిత్యం చట్ట సంరక్షణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసులకు సాఫ్ట్ స్కిల్ డెవలప్‌మెంట్‌పై అవగాహన కలిగి ఉండాలని పోలీస్ కమీషనర్ శ్వేత అన్నారు. సిపి శ్వేత ఆదేశాల మేరకు సాఫ్ట్ స్కిల్ డెవలప్‌మెంట్‌పై రిటైర్డ్ ఐజిపి ఆనంద్ వర్ధన్ శుక్ల ఆధ్వర్యంలో శుక్రవారం ఒకరోజు వర్క్‌షాప్‌కు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రతి పోలీస్ అధికారికి ప్రజల సమస్యలు సామరస్యంగా ఓర్పు సహనంతో వినడం బాధ్యతగా వివరించడం సమస్యను తీర్చడం చాలా ముఖ్యమని తెలిపారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజలు పోలీసులు తమకు రక్షణ కల్పిస్తారు, బాధ్యతగా వ్యవహరిస్తారు అనే నమ్మకం కల్పించడం చాలా ముఖ్యమన్నారు. కమ్యూనిటీ పోలీసింగ్ ద్వారా సేవలందించాలన్నారు. ధనిక పేద అనే తేడా లేకుండా పోలీస స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యాదు దారున్ని సమానంగా చూడాలన్నారు. సాఫ్ట్‌స్కిల్ సామర్థ్యాలు మొదలైన వాటిపై అధిక ప్రభావితం చేస్తాయన్నారు. అదేవిధంగా వివిధ రాష్ట్రాల్లో, దేశాల్లో ఉన్న పోలీసింగ్ గురించి






పవర్ పాయింట్‌ప్రజెంటేషన్ ద్వారా అధికారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపిలు అందె శ్రీనివాస్‌రావు, ఎస్. మల్లారెడ్డి, ఏసిపిలు సురేందర్‌రెడ్డి, ప్రసన్న కుమార్, చంద్రశేఖర్, ఎస్‌బి ఇన్‌స్పెక్టర్ రఘుపతిరెడ్డి, సిఐలు, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

